

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్

వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువతి యువకులకు జర్నలిస్టుగా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | మంగళవారం 12, మే 2026 | సంపుటి :16 సంచిక :46 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00




## టెక్నాలజీలో నూతన ఆవిష్కరణలకు
# పూర్తి మద్దతు

**హైదరాబాద్,**


జాతీయ సాంకేతి దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రజా ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇస్తుందని సీఎం తెలిపారు.



**రేవంత్ ట్వీట్..**

'ప్రగతికి దారి చూపుతూ, భవిష్యత్తు తరాలకు ప్రేరణనిస్తున్న శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులు, ఆవిష్కర్తలందరికీ 'జాతీయ సాంకేతిక దినోత్సవం' సందర్భంగా శుభాకాంక్షలు. సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం, భవిష్యత్ సవాళ్లను అధిగమించడం కోసం టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతునిస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకొని భారత టెక్నాలజీ శక్తిని ప్రపంచానికి చాటేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు' సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## భారతదేశాన్ని ఏ శక్తీ
# తలవంచేలా చేయలేదు



- జాతి ప్రయోజనాలే సుప్రీం
- ఎలాంటి ఒత్తిళ్లు మన సంకల్పాన్ని నీరుగార్చలేవు'
- జాతీయ ప్రయోజనాలకే ఎప్పుడూ తొలి ప్రాధాన్యం
- సోమనాథ్ ఒక ఆలయం మాత్రమే కాదని దేశ దృఢ సంకల్పానికి ప్రతీక
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

వివరాలు 2లో..

చారిత్రక సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం జరిగి 75 వసంతాలయిన సందర్భంగా గుజరాత్‌లోని గిర్ సోమనాథ్ జిల్లాలో నిర్వహించిన సోమనాథ్ అమృత్ మహోత్సవ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు పాల్గొన్నారు. 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి శక్తిమంతమైన సందేశం ఇచ్చారు. పోఖ్రాన్ అణు పరీక్షలను గుర్తుచేస్తూ భారతదేశ దృఢమైన రాజకీయ సంకల్పానికి ఇది ప్రతీక అని చెప్పారు. ప్రపంచంలోని ఏ శక్తీ భారతదేశాన్ని తలవంచేలా కానీ, అణిచివేయడం కానీ చేయలేదని స్పష్టం చేశారు.



## విజయ్ ప్రమాణ స్వీకారంలో ముందుగా వందేమాతరం.. ప్రతిపక్షాల ఆగ్రహం..

తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజే రాజకీయ వివాదం చెలరేగింది. చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన విజయ్ ప్రమాణ స్వీకార వేడుకలో తమిళ తల్లి గీతం 'తమిళ్ తాయ్ వాళుత్తు'కు ప్రాధాన్యం తగ్గించారని ప్రతిపక్షాలు, సామాజిక వర్గాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి.

2

## బండి భగీరథ్ కేసుపై సీఎం
# సీరియస్.. తక్షణమే విచారణకు ఆదేశం



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపైన తక్షణమే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను సీఎం ఆదేశించారు. మే 8న ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేసు వివరాలను సీఎంకు డీజీపీ వివరించారు. ప్రధాన మంత్రి మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అంతా భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని తెలియజేశారు. కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని డీజీపీ ఆనంద్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

వార్త 2లో

## మాజీ సీఎం స్టాలిన్‌ను
# కలిసిన విజయ్..

### తమిళ రాజకీయాల్లో కొత్త చర్చ.

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఓ కొత్త సాంప్రదాయానికి తెర తీశారు. మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ ఇంటికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్ది నిమిషాల పాటు స్టాలిన్‌తో విజయ్ భేటీ కావడం తమిళనాడులో చర్చనీయాంశంగా మారింది. వీరిద్దరూ ఏమి మాట్లాడుకున్నారనే విషయం బయటకు రాలేదు.గత ఐదేళ్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పని చేసిన స్టాలిన్ తాజా ఎన్నికల్లో ఓటమి చవిచూశారు.



వార్త 2లో

2



## బండి భగీరథ్ కేసుపై సిట్ ఏర్పాటు

## మోడీని ముట్టుకున్నా.. నా జన్మ
# ధన్యం: తనికెళ్ల భరణి

**హైదరాబాద్:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదివారం హైదరాబాద్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి.. అనంతరం బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. అనంతరం తిరిగి పయనమయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను.. ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి కలిశారు. ఇందుకు సంబంధించిన ఫోటోను భరణి సోషల్‌మీడియా ద్వారా పంచుకున్నారు. "నేను రాముణ్ని చూడలేదు. కృష్ణుణ్ని చూడలేదు. ఆది శంకరుల్ని చూడలేదు. వివేకానందుణ్ని చూడలేదు. చూడలేం కూడా. కానీ, వాళ్లందరి అంశలతో ఉన్న మోడీ గారిని చూశాను, ముట్టుకున్నాను, ఆయన చేతిని ముద్దెట్టుకున్నాను. నా జన్మ ధన్యం" అని భరణి పేర్కొన్నారు.



2




## తెలంగాణను అభివృద్ధి చేయడమే మోడీ లక్ష్యం: రామచందర్ రావు

2

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరగాలి:



2



## మాజీ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసులో కీలక పురోగతి..

# భారతదేశాన్ని ఏ శక్తీ తలవంచేలా చేయలేదు

### జాతి ప్రయోజనాలే సుప్రీం

### ఎలాంటి ఒత్తిళ్లు మన సంకల్పాన్ని నీరుగార్చలేవు’

### జాతీయ ప్రయోజనాలకే ఎప్పుడూ తొలి ప్రాధ్యానం

### సోమనాథ్ ఒక ఆలయం మాత్రమే కాదని దేశ దృఢ సంకల్పానికి ప్రతీక


### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ


గాంధీనగర్: న్యూస్‌వార్ ప్రతినిధి

చారిత్రక సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం జరిగి 75 వసంతాలయిన సందర్భంగా గుజరాత్‌లోని గిర్ సోమనాథ్ జిల్లాలో నిర్వహించిన సోమనాథ్ అమృత్ మహోత్సవ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు పాల్గొన్నారు. 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి శక్తిమంతమైన సందేశం ఇచ్చారు. పోఖ్రాన్ అణుపరీక్షలను గుర్తుచేస్తూ భారతదేశ దృఢమైన రాజకీయ సంకల్పానికి ఇది ప్రతీక అని చెప్పారు. ప్రపంచంలోని ఏ శక్తీ భారతదేశాన్ని తలవంచేలా కానీ, అణిచివేయడం కానీ చేయలేదని స్పష్టం చేశారు. ‘జాతి ప్రయోజనాలే సుప్రీం. ఎలాంటి ఒత్తిళ్లు మన సంకల్పాన్ని నీరుగార్చలేవు’ అని మోదీ పేర్కొన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో భారతదేశం ఎలాంటి అంతర్జాతీయ ఒత్తిళ్లను కూడా లెక్కచేయలేదని, జాతీయ ప్రయోజనాలకే ఎప్పుడూ తొలి ప్రాధ్యానం ఉంటుందని చెప్పారు. సోమనాథ్ ఒక ఆలయం మాత్రమే కాదని దేశ దృఢ సంకల్పానికి ప్రతీక అని అభివర్ణించారు. సర్దార్ పటేల్ విజన్‌ను గుర్తుచేశారు. ధ్వంసం నుంచి నవనిర్మాణం వరకూ సోమనాథ్ జర్నీ చెక్కుచెదరని నాగరికతను ప్రతిబింబిస్తుందని

#### మెగా రోడ్ షో

దీనికి ముందు, ప్రధానమంత్రి హెలిప్యాడ్ నుంచి వీర్ హమీర్జీ సర్కిల్ వరకూ రోడ్‌షోలో పాల్గొన్నారు. సుమారు 1.5 కిలోమీటర్ల మేర జరిగిన ఈ రోడ్‌షోలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. జెండాలు ఊపుతూ, నినాదాలు చేస్తూ





చెప్పారు. సోమనాథ్ అమృత్ పర్వ్ కేవలం ఒక పండుగ కాదని, రాబోయే వెయ్యేళ్లు భారతదేశానికి స్ఫూర్తి అని చెప్పారు. సోమనాథ్ ఆలయంలో వేదమంత్రాల మధ్య అభిషేకం, ధ్వజ పూజ, మహాపూజలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సోమనాథ్ ఆలయం వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

సంప్రదాయ నృత్యాలతో దారిపొడవునా ప్రధానికి సాదర స్వాగతం పలికారు. కాగా, సోమనాథ్ ఆలయ ప్రాభవాన్ని గుర్తుచేస్తూ స్మారక స్టాంపు, నాణేన్ని ఈ ఉత్సవాల్లో ప్రధాని విడుదల చేశారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉపముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వి, తదితర నేతలు ప్రధానిని సన్మానించారు.

## బండి భగీరథ్ కేసుపై సీఎం సీరియస్.. తక్షణమే విచారణకు ఆదేశం

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపైన తక్షణమే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను సీఎం ఆదేశించారు. మే 8న ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేసు వివరాలను సీఎంకు డీజీపీ వివరించారు. ప్రధాన మంత్రి మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అంతా భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని తెలియజేశారు. కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని డీజీపీ ఆనంద్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.బండి భగీరథ్‌పై ఈనెల 8న పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఓ ఫిర్యాదు వచ్చింది. తనను భగీరథ్ వేధిస్తున్నారని, పోక్సో కింద కేసు నమోదు చేయాలని ఓ మైనర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇప్పటి వరకు భగీరథ్‌పై పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయనట్లు తెలుస్తోంది. ఈ అంశం తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రి కుమారుడిని ప్రభుత్వమే కాపాడుతోందంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితి నెలకొంది.

## విజయ్ ప్రమాణ స్వీకారంలో ముందుగా వందేమాతరం.. ప్రతిపక్షాల ఆగ్రహం..

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజే రాజకీయ వివాదం చెలరేగింది. చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన విజయ్ ప్రమాణ స్వీకార వేడుకలో తమిళ తల్లి గీతం ‘తమిళ్ తాయ్ వాళుత్తు’కు ప్రాధాన్యం తగ్గించారని ప్రతిపక్షాలు, సామాజిక వర్గాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. పాటలను ఆలపించిన క్రమంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎం. వీరపాండియన్ విమర్శలు చేశారు. విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మొదట ‘వందేమాతరం’, ఆ తర్వాత జాతీయ గీతం ‘జన గణ మన’, చివరగా ‘తమిళ్ తాయ్ వాళుత్తు’ పాటను వినిపించారు. సాధారణంగా ఎన్నో ఏళ్లుగా తమిళనాడు ప్రభుత్వ కార్యక్రమాలు ‘తమిళ్ తాయ్ వాళుత్తు’తో ప్రారంభమై, జాతీయ గీతం ‘జన గణ మన’తో ముగుస్తాయి. విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఈ క్రమం మారడంతో వివాదం మొదలైంది. తమిళ గౌరవాన్ని ప్రతిబింబించే ‘తమిళ్ తాయ్ వాళుత్తు’కి ప్రభుత్వ కార్యక్రమాల్లో మొదటి స్థానం ఉండాలని వీరపాండియన్ అన్నారు. తమిళ తల్లి గీతానికి ప్రాధాన్యం తగ్గించడంపై టీవీకే పార్టీ ప్రధాన కార్యదర్శి ఆధవ్ అర్జున కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు . కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గవర్నర్ కార్యాలయం ఇలా మార్చిందని, ఇది సరికాదని అన్నారు. ఈ కొత్త పద్ధతి తమిళనాడుకు తగనిదని, తమ ప్రభుత్వ కార్యక్రమాల్లో ముందుగా తమిళ తల్లి గీతమే వినిపిస్తుందని చెప్పారు.

## బండి భగీరథ్ కేసుపై సిట్ ఏర్పాటు

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడి కేసులో ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ కేసును సమగ్రంగా విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తూ తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు ప్రస్తుతం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

#### మహిళా ఐపీఎస్ అధికారి పర్యవేక్షణలో విచారణ..

ఈ కేసు సున్నితమైనది కావడంతో దర్యాప్తును మహిళా ఐపీఎస్ అధికారిణి పర్యవేక్షణలో కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. బాధితురాలు బాలిక కావడం, ఈ కేసులో ఉన్న ఆరోపణల తీవ్రత దృష్ట్యా విచారణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సిట్ బృందం ఇప్పటికే కేసుకు సంబంధించిన ఆధారాలను సేకరించే పనిని ప్రారంభించినట్లు సమాచారం. పోలీసులు బాలిక స్టేట్మెంట్‌ను చట్టపరమైన నిబంధనల ప్రకారం రికార్డ్ చేశారు. ఈ ప్రకటన ఆధారంగా మరిన్ని అంశాలను వెలికి తీసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. విచారణలో భాగంగా సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా, డిజిటల్ ఆధారాలు కూడా పరిశీలించే అవకాశముంది.

#### పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

ఈ ఘటనపై హైదరాబాద్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై కేసు నమోదు చేశారు. బాలిక ఫిర్యాదు, ప్రాథమిక ఆధారాల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. పోలీసులు పోక్సో చట్టం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. బాలికకు సంబంధించిన కేసు కావడంతో చట్టపరమైన ప్రక్రియలను అత్యంత జాగ్రత్తగా అమలు చేస్తున్నారు.

## మాజీ సీఎం స్టాలిన్‌ను కలిసిన విజయ్.. తమిళ రాజకీయాల్లో కొత్త చర్చ..

తమిళనాడు

ముఖ్యమంత్రి విజయ్ ఓ కొత్త సాంప్రదాయానికి తెర తీశారు. మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ ఇంటికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్ది నిమిషాల పాటు స్టాలిన్‌తో విజయ్ భేటీ కావడం తమిళనాడులో చర్చనీయాంశంగా మారింది. వీరిద్దరూ ఏమి మాట్లాడుకున్నారనే విషయం బయటకు రాలేదు.గత ఐదేళ్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పని చేసిన స్టాలిన్ తాజా ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. ఎన్నికల్లో టీవీకే అత్యధిక స్థానాలు సాధించి అతి పెద్ద పార్టీగా అవతరించింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన బలం టీవీకేకు దక్కలేదు. దీంతో డీఎంకే మిత్ర పక్షాలైన కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే తదితర పార్టీలు, టీవీకేకు మద్దతు ప్రకటించడంతో విజయ్ సీఎం కాగలిగారు.ఈ నేపథ్యంలో స్టాలిన్‌ను విజయ్ కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది . ఇది మర్యాదపూర్వక భేటీ మాత్రమే అని టీవీకే ప్రతినిధులు వెల్లడించారు. అయితే స్టాలిన్ చొరవతోనే విజయ్‌కు డీఎంకే మిత్రపక్షాలు మద్దతు ప్రకటించాయని వార్తలు వస్తున్నాయి. ఏదేమైనా స్టాలిన్ ఇంటికి విజయ్ వెళ్లడం మాత్రం తమిళనాట హాట్ టాపిక్‌గా మారింది.



## మాజీ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసులో కీలక పురోగతి.. పోలీసుల అదుపులో నిందితులు

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజ హత్య, వారి నివాసంలో నగదు దోపిడీ కేసులో నగర పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు కల్పనను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. పుణేలో ఉన్న ఆమెను అరెస్ట్ చేసి.. హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు సమాచారం.ఈ హత్య కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా.. కల్పన మహారాష్ట్రలోని పుణేలో ఉన్నట్లు పోలీసులకు తెలిపారు. దాంతో పలు పోలీస్ బృందాలు పుణేకు బయలుదేరి వెళ్లాయి. కల్పన ఆచూకీ గుర్తించి.. అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

#### ఈ కేసులో వెలుగులోకి సంచలన విషయాలు..

నేపాల్‌కు చెందిన సాహు గ్యాంగ్.. ఈ దోపిడీకి స్కెచ్ చేసి అమలు చేశారని పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఢిల్లీలోని జైలు నుంచి ఈ స్కెచ్ వేసినట్లు పోలీసులు గుర్తించారు. నేపాల్, ముంబై, పాట్నా నుంచి వచ్చిన పలువురు వ్యక్తులను కల్పనకు సాహు గ్యాంగ్ అటాచ్ చేశారని పోలీసులు విచారణలో కనుగొన్నారు. వీరి ద్వారా దోపిడి చేసిన బంగారాన్ని ముంబైలో దాచిపెట్టారని పోలీసులకు నిందితులు తెలిపినట్లు సమాచారం.

## తెలంగాణను అభివృద్ధి చేయడమే మోడీ లక్ష్యం: రామచందర్ రావు



హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని తెలంగాణలో రాజకీయ మార్పు జరగబోతుందని టిబిజెపి చీఫ్ రామచందర్ రావు తెలిపారు. రాష్ట్ర యువతకు ఉద్యోగాలు కల్పించడం, తెలంగాణను అభివృద్ధి చేయడమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో పశ్చిమ బెంగాల్ లో రోహింగ్యాల ఓట్లతోనే టిఎంసి, వామపక్షాలు గెలిచాయని, ఎస్ఐఆర్ లో దొంగ నకిలీ ఓట్లను మాత్రమే తొలగిస్తున్నారని రామచందర్ రావు విమర్శించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని డిమాండ్ చేస్తామని అన్నారు. ఎన్నికలు లేకున్నా మోడీ సభను ప్రజలను ఆదరించారని, ఆదివారం సభకు సహకరించిన అందరికీ రామచందర్ రావు ధన్యవాదాలు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరగాలి: పొన్నం



హుస్నాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరగాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడేలా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో సిద్దిపేట, కరీంనగర్ , హనుమకొండ అడిషన్ కలెక్టర్ లు, ఆర్డీవో లు , డిఎస్ఒలు, డిఎం సివిల్ సప్లయ్ అధికారులు, ఎమ్మార్వోలు, వ్యవసాయ అధికారులు ,ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంచార్జీలు, గ్రామాల వారిగా ధాన్యం కొనుగోలు కమిటీలు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు భారీగా ధాన్యం వస్తుండడంతో రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగ్స్ కొరత రాకుండా చూసుకోవాలని, సాయంకాలం వర్షాలు ధాన్యం తడవకుండా రైతులకు టార్ఫాలిన్ లు అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం ఇటీవల వర్షానికి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ప్రతి గ్రామానికి వేసిన ఐదుగురు సభ్యుల కమిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ సమస్య వచ్చిన మా కార్యాలయం దృష్టికి తీసుకురావాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కొనుగోలు విషయంలో ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలుపై కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంపై మానిటరింగ్ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం తరలింపు లో వాహనాల సమస్య రావద్దని, ప్రతి జిల్లాకు ఒక ఎంవిఐ అధికారిని ప్రత్యేకంగా వాహనాలు తరలించడానికి కంట్రోల్ రూమ్ ద్వారా ఏర్పాటు చేయాలని డిటిసి లకు పొన్నం ఆదేశించారు. హామలీల కొరత లేకుండా చూసుకోవాలని, హుస్నాబాద్ మార్కెట్ యార్డులో అడుగు పెట్టేంత స్థలం లేకుండా ధాన్యం వస్తున్నందున ఇప్పటికే ఐదు బృందాలు కాంట వేస్తున్నందున అదనంగా ఏర్పాటు చేయాలని, ఏ గ్రామం నుండి సమస్య వచ్చిన ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎఇఒ, గ్రామ కమిటీ కో ఆర్డినేట్ చేసుకోవాలని, ప్రధానంగా ధాన్యం అధికంగా వచ్చే అక్కన్నపేట, హుస్నాబాద్ టౌన్ , శనిగరం, కోహెడ , బస్వాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, శనిగరంలో రోజుకు 3-4 లారీలు వస్తున్నాయని, అదనంగా లారీలు లేదా ట్రాక్టర్ లను ఉపయోగించాలని, ఇక నుండి డే బై డే టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తానని పొన్నం స్పష్టం చేశారు.

## బిజెపి, బిఆర్ఎస్ కలిసొచ్చినా కాంగ్రెస్ కు పోటీ కాలేరు: బీర్ల ఐలయ్య

హైదరాబాద్: బెంగాల్ లో బిజెపి ఎలా గెలిచిందో ప్రజలకు తెలుసు అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. తెలంగాణపై ప్రధాని నరేంద్ర మోడీవి పగటి కలలు కంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి రాష్ట్రంలో అధికారం కావాలని అడ్డదారిలో ప్రయత్నిస్తున్నారని, బెంగాల్ లో 90 లక్షల ఓట్లు తొలగించారని బీర్ల ఐలయ్య విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ కలిసొచ్చినా కాంగ్రెస్ కు పోటీ కాలేరని, మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని..సిఎం అయ్యేది రేవంత్ రెడ్డి అని బీర్ల ఐలయ్య సవాల్ విసిరారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# అమెరికాకు బందీ అయి తీరాలా?

ప్రపంచానికి ఇది ఒక పరివర్తనా దశ. లేదా సంధి కాలం. గతంలోని అనేక సామ్రాజ్యాలవలెనే, అమెరికన్ సామ్రాజ్యం కూడా శిథిలమై పతనమయే దశలోకి అడుగుపెడుతున్నది. ఆ పతనం ఇప్పటికిప్పు డు జరుగుతుందని కాదు. ఎప్పటికి జరిగేదీ జోస్యం చెప్పలేము. ఆ దశ మొదలైందన్నది మాత్రం ఎదురుగా కనిపిస్తున్న వాస్తవం. ఈ దశకు ఒక ప్రధాన కారణం అమెరికా అంతర్గత బలహీనతలు, ఒత్తిడులు, కోల్పోతున్న ఆధిక్యతలు. రెండవ ప్రధాన కారణం తక్కిన ప్రపంచం తన స్థాయిలో తాను క్రమంగా బలపడుతుండటం, స్వతంత్ర ధోరణులను అవలంబిస్తుండటం. గతంలో ప్రతి సామ్రాజ్య పతనం కూడా ఇదే మార్గంలో జరిగింది. అమెరికా అందుకు మినహాయింపు కాబోదు. ఆ సూచనలు పైన పేర్కొన్న విధంగా ఎదురుగా ఉన్నవే. అందువల్ల అమెరికాకు ప్రపంచం బందీ అయి తీరవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. ఈ సందర్భంలో భారతదేశం గ్రహించవలసింది చాలానే ఉంది. ఈ దేశంలో 1947 లో స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత గత సుమారు 80 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఎంత అభివృద్ధి సాధించవలసి ఉండెనో అంత సాధించలేదు. అదే సమయంలో ఇక్కడి సహజ వనరులు, ప్రజల శక్తియుక్తులు అపారమైనవి. నిజానికి కానక్కర లేదు. ఆధిపత్యం వేరు, బందీ కావటమనే స్థితి వేరు. ఈ తేడాను జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. అమెరికా అగ్రరాజ్యమన్నంత వరకు సందేహం లేదు. ఆర్థికంగా, సైనికంగా, శాస్త్ర సాంకేతిక రంగాలలో, రాజకీయ ప్రాబల్యం రీత్యా ఎవరికి ఎదురులేని బలం ఉంటే వారే అగ్రరాజ్యమవుతారు. ప్రస్తుతం ఆ స్థానంలో ఉన్నది



అమెరికాయే. ఆ విధంగా వారు ప్రపంచంపై ఆధిపత్యం నెరపటం వేరు. అంతమాత్రాన వారేమీ చేసినప్పటికీ అందుకు ప్రపంచం బందీ అయితీరాలా? పైన పేర్కొన్న నాలుగు విధాలైన బలాలు అమెరికాకు చేకూరటం మొదటి ప్రపంచ యుద్ధకాలం నుంచి మొదలు కాగా, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాతనుంచి వేగం అందుకున్నాయి. బ్రిటన్, జర్మనీ, ఇటలీ వంటి సామ్రాజ్యాలు కనుమరుగయ్యాయి. ఆ నాలుగు బలాలకు తోడు ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్), రిజర్వ్ కరెన్సీగా డాలర్, స్విఫ్ట్ వ్యవస్థ ద్వారా అన్ని అంతర్జాతీయ చెల్లింపులు డాలరు మారకంలోనే జరగటం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 800 సైనిక స్థావరాల ఏర్పాటు, నాటో సైనిక కూటమి సృష్టి, తర్వాత కాలంలో ఆర్థిక సంస్కరణలు, అంతర్జాతీయ వాణిజ్య సంస్థ (డబ్లుటిఒ) స్థాపన వంటివి అమెరికాకు తిరుగులేని బలాన్ని తెచ్చిపెట్టాయి. ఐక్యరాజ్య సమితి వంటివి అన్ని దేశాలకు సభ్యత్వం ఉండే సంస్థలు అయినప్పటికీ అమెరికా కనుసన్నలలోనే పనిచేస్తూ వచ్చాయి. మరిన్ని కనుగొనండి వార్తల వీడియోలు ఈ-పేపర్ సబ్‌స్క్రిప్షన్ ఎడిటోరియల్ కంటెంట్‌చాశ్రీంశీ =ముఃు - ఉద్యోగులపై ప్రభుత్వ విశ్వాసం 1991 లో సోవియెట్ యూనియన్ పతనం వరకు ద్విధ్రువంగా ఉండిన ప్రపంచం ఆ తర్వాత ఏకధ్రువంగా మారింది. విషయం ఏమంటే, 1945 నుంచి సుమారు 2010 వరకు అమెరికన్ అధ్యక్షులందరూ ప్రపంచంపై తమ ఆధిపత్య విధానాలను సాగించారు. తర్వాత 2010 నుంచి, డొనాల్డ్ ట్రంప్ 2025లో రెండవసారి అధికారానికి వచ్చే వరకు కూడా ఆయా అధ్యక్షుల కాలంలో కొంత తక్కువస్థాయిలోనైనా అమెరికా ఆధిపత్యం కొనసాగుతూ వచ్చింది గాని, ఇపుడు మనం చూస్తున్న విధంగా ట్రంప్ అనే ఒక అధ్యక్షుని చర్యలకు ప్రపంచం బందీగా మారలేదు. లేదా ఏ అధ్యక్షుడూ అట్లా మార్చ జాడ లేదు. ఇక్కడ ఒక వివరణ అవసరం. అమెరికా ఆధిపత్య స్థాయి 2010 నుంచి తగ్గుతూ వచ్చిందని చెప్పుకున్నాము. అట్లా తగ్గటానికి మూడు కారణాలున్నాయి. ఒకటి, 1991 లో సోవియెట్ యూనియన్ విచ్ఛిన్నం తర్వాత వేరే దేశంగా మిగిలిన రష్యా, వ్లాదిమిర్ పుతిన్ నాయకత్వంలో తిరిగి పుంజుకోవటం. ఆర్థికంగా, సైనికంగా రాజకీయ పలుకుబడి రీత్యా కూడా. ఆ క్రమంలోనే కొన్ని తూర్పు యూరప్, మధ్య ఆసియా దేశాలతో కలిసి ఆయన కొత్త కూటాలను నెలకొల్పగలిగారు. అమెరికా ఏకధ్రువ ప్రాబల్యంపై ఆ విధంగా కొంత నియంత్రణ ఏర్పడింది. ఇంచుమించు అదే దశనుంచి మొదలుకొని చైనా మహావేగంగా అభివృద్ధి చెందసాగింది. ఆర్థికంగా, సైనికంగా, శాస్త్ర సాంకేతిక రంగాలలో కూడా. దానికి తోడు బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్, షాంఘై కో ఆపరేటివ్ ఆర్గనైజేషన్, బ్రిక్స్ ఏర్పాటుతో పాటు తన ఆర్థిక, సాంకేతిక శక్తులతో అనేక ప్రపంచ దేశాలకు సహాయం చేయటం, అమెరికా ఏకధ్రువానికి బదులు బహుళ ధ్రువప్రపంచమనే నినాదాన్ని ముందుకు తేవటం, ఆ నినాదం పలు దేశాలను ఆకర్షించటం, కొన్ని దేశాలు స్వయంగా అభివృద్ధి చెందుతుండటం రెండవ కారణమైంది. ఇక మూడవది అమెరికా, యూరప్‌లతోపాటు వాటి మిత్రదేశాలలో 2008లో తలెత్తిన తీవ్రమైన ఆర్థిక సంక్షోభం. ఆ పరిణామం 1929 నాటి ఆర్థిక మాంద్యాన్ని ప్రపంచానికి గుర్తు చేసింది. దానితో, పాశ్చాత్య ప్రపంచపు ఆర్థిక విధానాలలో, వ్యవస్థలలో పెద్ద లోపాలే ఉన్నాయని, అవి మధ్య మధ్య బయటపడవచ్చుననే అభిప్రాయం తక్కిన దేశాలలో ఏర్పడింది. 2008 నాటి సంక్షోభ ప్రభావం రష్యా, చైనాలలో స్వల్పంగా తప్పలేకపోటాన్ని ప్రపంచం గమనించింది. అమెరికా, యూరప్, వాటి మిత్ర దేశాలు ఆ కాలంలో సాగించిన ఇరాక్, అఫ్ఘాన్, లిబియా తదితర యుద్ధాలు కూడా అమెరికాపై ప్రతికూల ప్రభావాలు చూపాయి. అమెరికాపై ప్రభావాన్ని చూపసాగాయి. ప్రభావం చూపటమంటే ఒత్తిడిని పెంచటం. ఒక్కమాటలో చెప్పాలంటే, ఒత్తిడులు పెరుగుతూపోవటం వల్లనే అమెరికా ప్రపంచంపై ఆధిపత్యం సాగించిన దశ నుంచి, ట్రంప్ హయాం వచ్చేసరికి ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రపంచాన్ని తన ప్రయోజనాల కోసం అన్నివిధాలా బందీగా మార్చుకొనజూసే దశకు వచ్చిచేరింది. ఆధిపత్యం చేజారిపోతున్నదనే భయం ఎంతటి ఒత్తిడిని సృష్టిస్తున్నదంటే, చివరకు తమ సాటి పాశ్చాత్య రాజ్యాలను, నాటో సభ్యదేశాలను సైతం బాహాటంగా బెదిరించే స్థితికి వెళ్లారు. అందుకు ఆ దేశాల తీవ్ర నిరసనలు, అమెరికాకు సహాయ నిరాకరణలు, భవిష్యత్తులో తమ దారి తాము చూసుకునే ప్రయత్నాల వంటివి ఇటీవల కనిపిస్తున్నవే. ఆ విధంగా ట్రంప్ హెచ్చరికలతో అసలు నాటో భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతున్నది. యూరోపియన్ దేశాలు ఒక్కొక్కటిగా ట్రంప్‌ను ధిక్కరిస్తున్నాయి. మరొకవైపు అమెరికా ఆర్థికపరిస్థితి క్రమంగా బలహీనపడుతూ, రుణభారం 36 ట్రిలియన్ డాలర్లను మించి దేశజిడిపినే దాటిపోయింది. ఈ స్థితి అమెరికా ఆర్థికవేత్తలకు ఆందోళన కలిగిస్తున్నది. కాని ఒక స్థాయి ఆధిపత్యాన్ని మించి అట్లా బందీగా మారవలసిన అగత్యం ప్రపంచానికి ఉందా? ఎంతమాత్రం లేదు. అమెరికాకు గల బలాలు క్రమంగా తగ్గుతున్నా, అది ఇంకా శక్తివంతమైన దేశమే. ప్రపంచ దేశాలు పలువిధాలుగా వారిపై ఆధారపడక తప్పని స్థితి ఇంకా ఉంది. అది గాక అంతర్జాతీయ చట్టాలతో నిమిత్తం లేకుండా కేవలం తమ సైనిక బలప్రయోగంతో ఇతరులను లొంగదీసుకునే చర్యలు కనిపిస్తున్నవే. ఇవెంత నిజమో, తక్కిన ప్రపంచం తన మార్గంలో తాను అభివృద్ధి చెందుతూ వీలైనన్ని విధాలుగా స్వతంత్ర ధోరణులలోకి మారుతుండటం కూడా అంతే నిజం. ప్రపంచానికి ఇది ఒక పరివర్తనా దశ. లేదా సంధి కాలం. గతంలోని అనేక సామ్రాజ్యాలవలెనే, అమెరికన్ సామ్రాజ్యం కూడా శిథిలమై పతనమయే దశలోకి అడుగుపెడుతున్నది. ఆ పతనం ఇప్పటికిప్పుడు జరుగుతుందని కాదు. ఎప్పటికి జరిగేదీ జోస్యం చెప్పలేము. ఆ దశ మొదలైందన్నది మాత్రం ఎదురుగా కనిపిస్తున్న వాస్తవం. ఈ దశకు ఒక ప్రధాన కారణం అమెరికా అంతర్గత బలహీనతలు, ఒత్తిడులు, కోల్పోతున్న ఆధిక్యతలు. రెండవ ప్రధాన కారణం తక్కిన ప్రపంచం తన స్థాయిలో తాను క్రమంగా బలపడుతుండటం, స్వతంత్ర ధోరణులను అవలంబిస్తుండటం. గతంలో ప్రతి సామ్రాజ్య పతనం కూడా ఇదే మార్గంలో జరిగింది.

# 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

## రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు

## వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి నారాయణ సమీక్ష

**విశాఖపట్నం,**

రానున్న 50 ఏళ్లలో విశాఖ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సెమీ రింగురోడ్డు నిర్మిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ అన్నారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు. వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి అధికారులతో నారాయణ సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరం. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించాం. మాస్టర్‌ప్లాన్ అంశంలో వచ్చిన వినతులపై ఈ సమావేశంలో చర్చించాం. ఎమ్మెల్యేల నుంచి అందిన వినతుల్లో 90 శాతం పరిష్కరించాం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ విస్తరించి ఉంది. ఈనెల చివరి నాటికి సెమీ రింగురోడ్డు డీపీఆర్ సిద్ధమవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రూ.14వేల కోట్లతో తాగునీటి ప్రాజెక్టు వస్తోంది. ఇది పూర్తయితే 95 శాతం ఇళ్లకు తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. మాస్టర్ ప్లాన్ మేరకు విశాఖ పట్టాణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు



కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ఎ÷-లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవసారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ కారిడార్ ఆధారంగా సమీక్ష సమావేశం జరిగిందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుతోందన్నారు.

# ఆపదలో అండగా... సేవల్లో మిన్నగా రెడ్‌క్రాస్

## అవసరంలో ఆదుకునే చేయి... రెడ్‌క్రాస్ సేవా స్ఫూర్తి

## ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ**

సమాజంలో ఆపద సమయంలో ముందుండి సేవలు అందిస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సంస్థ రెడ్‌క్రాస్ అని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలబడటం, విపత్తుల సమయంలో సాయం అందించడం, రక్తదానం వంటి కార్యక్రమాల ద్వారా రెడ్‌క్రాస్ విశిష్ట సేవలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా మానవతా సేవలకు ప్రతీకగా నిలిచిన రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, రోడ్డు ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సమాజంలో మానవత్వాన్ని నిలబెట్టే సంస్థగా రెడ్ క్రాస్ విశేష పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రక్తదాన శిబిరాలు, వైద్య సేవలు, పేదలకు సహాయం వంటి కార్యక్రమాల ద్వారా ఎంతో మందికి అండగా నిలుస్తోందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా. జి.సమరం మాట్లాడుతూ యువతలో రక్తదానంపై అవగాహన పెంచుతున్నట్లు తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఆరోగ్య శిబిరాలు, ప్రాథమిక చికిత్సకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ల్గ÷స్ ఛైర్మన్ డా. వెలగా జోషి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు కేవలం వైద్యరంగానికే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను పెంపొందించే దిశగా కొనసాగుతున్నాయని అన్నారు. కార్యదర్శి చిట్టిబాబు సంస్థ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ



ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ కనకారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, రెడ్ క్రాస్ వాలంటీర్లు, వైద్య సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. రక్తదానం, మానవతా సేవల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

# ఎస్సీలతో పాటు బుడగజంగాలకు సంక్షేమ పథకాలు

## వారందరికి గృహ వసతి కల్పించాల్సిందే


## ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు

## 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

## కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి,**

చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు జరగాలని సీఎం ఆదేశించారు. డిసెంబర్ నాటికల్లా మరో 2.38 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు జరగాలన్నారు. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో వివిధ సంక్షేమ శాఖలు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, హౌసింగ్ వంటి అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలు, ఇళ్ల పట్టాల పంపిణీ, క్రమబద్ధీకరణ వంటి అంశాలపై కలెక్టర్ల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2 లక్షల మందికి ఇంటి జాగాలు అవసరం అవుతాయని అంచనా వేసినట్లు సీఎం తెలిపారు. 3 సెంట్లు గ్రామాలు, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందన్నారు. లబ్దిదారులు అంగీకరిస్తే.. ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సూచించారు. ఇబ్బందులు లేని చోట భూసేకరణ, సమీకరణతో ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ఇళ్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు వస్తే కేబినెట్‌కు పంపాలని... ఆమోదిస్తామన్నారు. ఇళ్ల క్రమబద్ధీకరణ పూర్తి చేయగలిగితే.. విజయవాడలో 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. గుంటూరులో 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని సీఎం మాట్లాడతామన్నారు. కేంద్రం నుంచి అనుమతులు వచ్చేలోపు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తింప చేసే ప్రతి ప్రయోజనాన్ని బుడ గజంగాలకు వర్తించేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో బీసీ కులాల వెనుకబాటుతనం అధ్యయనం చేయడానికి ఓ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. బీసీ హాస్టళ్లల్లో ఆర్వో యూనిట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని.. హాస్టళ్లకు మరమ్మతులు చేపట్టామని తెలిపారు. ముస్లిం జనాభా ఉన్న చోట 175 నియోజకవర్గాల్లోనూ రూరల్ ఆటోనగర్‌లు ఏర్పాటు చేస్తే ఓ పారిశ్రామికవాడ సిద్ధం అవుతుందని అన్నారు. వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఈ పారిశ్రామికవాడలను మైనారిటీల కోసమే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. లైవ్ లీ హుడ్ హబ్‌లుగా వీటిని అభివృద్ధి చేయాలని సూచించారు. జలధార, పశుగ్రాసం సహా వివిధ కార్యక్రమాలను కేంద్ర పథకాలతో ఇంటిగ్రేట్ చేసి అమలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.



న్యూస్ వార్
వార్తా పత్రిక

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, రామారావుపేట లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ వనజా రెడ్డి తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. గతం కంటే కొనుగోలు ప్రక్రియ వేగంగా జరుగుతుందని, లారీలు, హమాలీ సమస్యపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే జిల్లాలో గుర్తించిన గోదాములకు తరలించి నిల్వ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 12 రైస్ మిల్లుల ద్వారా ధాన్యం ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. రామారావుపేట గ్రామంలోని చెరువు మత్తడి పరిశీలించిన అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఇండ్ల గణన ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ ల ప్రకారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం మార్గదర్శకాలను పాటిస్తూ వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని, సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జనగణన ఆధారంగా రూపొందించడం జరుగుతుందని తెలిపారు. నస్పూర్ మండలం తీగల్ పహాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని సందర్శించారు. వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదని, వేసవి సెలవులలో విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా వేసవి శిబిరంలో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, భోజనశాల వంటి సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేస్తూ, సకాలంలో విద్యార్థులకు ఆహార అందించి వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. వేసవి శిక్షణ శిబిరాలలో అనుత్తీర్ణులైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడ రంగంలో రాణించాలని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం, సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోదీ సభను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

చందూర్ మే 11 న్యూస్ వార్



సికింద్రాబాద్ పేరెంట్ గ్రౌండ్స్ లో నిన్న జరిగిన మోదీ సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి చండూరు మండల భాజపా అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు దన్యవాదాలు తెలియజేశారు. మోడీ సభకు భాజపా శ్రేణులతో పాటు స్వచ్ఛందంగా వచ్చిన తెలంగాణ ప్రజా సందోహాన్ని చూస్తుంటే తెలంగాణలో కూడా మోదీ ప్రభంజనం చాపకింద నీరులా ప్రవేశిస్తున్నట్లు తోస్తుందని. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో భాజపా ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఈ క్షణం నుంచి బిజెపి కార్యకర్తలు అందరూ బెంగాల్ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణలో భాజపాను అధికారం లోకి తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేయాల్సి ఉంటుందని పిలుపునిచ్చారు.

# రహదారి పనులకు శంకుస్థాపన చేసిన అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్



సంస్థాన్ నారాయణపురం మే 11 (న్యూస్ వార్)

మండలంలోని అల్లందేవిచెరువు గ్రామంలో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి హామీ పథకం కింద అంతటి వారి దొడ్ల నుండి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులకు ఈరోజు గ్రామ సర్పంచ్ శ్రీమతి సుర్వి సౌజన్య రాజు గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ రైతులకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని, వర్షాకాలంలో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి వాడకు మౌలిక వసతులు అందించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టీఏ మల్లయ్య, ఉపసర్పంచ్ ముఖ్యర్ల కవిత స్వామి యాదవ్, వార్డు సభ్యులు వంటల సువర్ణ గణేష్ యాదవ్, అంతటి శివశంకర్ గౌడ్, సిబ్బంది అంతటి నాగరాజు, ఏర్పుల నగేష్, గ్రామ ప్రజలు మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# యోగాతో మమేకమైన మానవ జీవితం

నల్లగొండ మే 11 (న్యూస్ వార్)

మానవ జీవితంలో ప్రతి ఒక్కరికిచిన్ననాటి నుంచి యోగా ఎంతో అవసరం అని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వైదిక యోగ పీట్ కరుణాకర్ గురూజీ రూపొందించిన యోగాసనాలు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగ పట్ల అవగాహనతో పాటు నిత్య యోగ సాధన చేయడం ద్వారా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండి వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని అన్నారు. యోగాసనాల చిత్రాలతో పాటు వాటి ప్రాధాన్యత, ఎలాంటి ఆసనాలు ఎవరు చేయాలి ఎవరు చేయకూడదు అనే విషయాలను క్రోడీకరిస్తూ సమగ్ర సారాంశాలను ఈ పుస్తకాలను రూపొందించడం ద్వారా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ యోగ టీచర్లు మంజునాథ్, జానీ, కర్నాటి శ్రీహరి విజయ, జ్యోతి, శకుంతల, పావని వెంకట్, ప్రసాద్, మధు, శ్రీనివాస్, సంధ్య రాణి, ప్రవీణ్, జయశ్రీ, హరితరాణి, నాగజ్యోతి, సుజిత, లీలా కుమారి, దివ్య, మృదుల, వెంకటయ్య, యాదమ్మ, కోమల, వైష్ణవి, లీలా కుమారి, భారతి, నరేష్, సోమేశ్వరి, గాయత్రి, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి.....

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి....
- రాబోయే 15 రోజుల్లో 90% మ్యాపింగ్ పూర్తి చేయాలి....
- నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి....
- ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి.....
- వీవీఐపీ ,వీఐపీ, ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి.....

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను 2002 ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రాబోయే 15




రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్, అశ్వారావుపేట వంటి నియోజకవర్గాలు ఇప్పటికే 80 శాతానికి పైగా మ్యాపింగ్ పూర్తి చేశాయని తెలిపారు. ఒడిశా రాష్ట్రం ఇప్పటికే 90 శాతం, కర్ణాటక 81 శాతం, మహారాష్ట్ర 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేశాయని, తెలంగాణ ఇంకా వెనుకబడి ఉందని పేర్కొన్నారు.జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, ఏ నిజమైన ఓటరు తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే సంచలన వార్తలు రాకుండా చూడాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలుతీసుకుంటున్నామని చెప్పారు.అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి నియమిస్తున్నామని, రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి అర్హ ఓటరు పేరు సక్రమంగా మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డిఓ రమాదేవి, తాహాసిల్దారులు ,ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి::

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ తెరిచి ఉండటం ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగకముందే వాటిని పరిశీలించి వెంటనే మూసివేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి రోడ్ల డివైడర్లపై ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, పాత ఫ్లెక్సీలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.సింగూర్ డ్యాం వద్ద బారికేడ్లు, హెచ్చరిక సైన్ బోర్డులు లేవని తన దృష్టికి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాదాలు నివారించేందుకు వెంటనే బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను 30 రోజులలోపు పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 108 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 23, సంగారెడ్డి డివిజన్‌కు 27, ఆందోల్ డివిజన్‌కు 03, నారాయణఖేడ్ డివిజన్‌కు 27, జహీరాబాద్ డివిజన్‌కు 29 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు.

# మెట్ పెల్లి డివిజన్ ప్రజావాణి కార్యక్రమం ఆకస్మికం తనిఖీ చేసిన -జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ప్రజల నుండి అందుతున్న వినతులు, ఫిర్యాదుల స్వీకరణ విధానాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉదేశ్యం తో గత వారం నుండి డివిజన స్థాయిలో ప్రజా వాణి కార్యక్రమాలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సానుభూతితో విని, శాఖల వారీగా సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు న్యాయం చేకూరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్ లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,